ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.03.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ దృశ్య శ్రవణ వినోద సదస్సు వేవ్స్ 2025 లో భాగంగా ఒక బిలియన్ డాలర్ల నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.
2. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ఆర్థిక సర్వే బుక్ లెట్ లో రూపాయి చిహ్నాన్ని మార్చటాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా విమర్శించారు.
3. స్వచ్ఛ ఇంధనం, సుస్థిర పట్టణాభివృద్ధి కోసం ఉత్తరప్రదేశ్ లోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లను సౌర నగరాలుగా మార్చనున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రకటించారు.
4. మహిళల ప్రీమియర్ లీగ్ లో భాగంగా రేపు జరిగే ఫైనల్ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి.

-------------------------------

**WAVES**

అంతర్జాతీయ దృశ్య శ్రవణ వినోద సదస్సు వేవ్స్ 2025 లో భాగంగా సృజనకారుల ఆర్థికాభివృద్ధి కోసం ఒక బిలియన్ డాలర్ల నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. న్యూఢిల్లీలో నిన్న

జరిగిన వేవ్స్ 2025 ఉన్నత స్థాయి సమావేశంలో అశ్వీని వైష్ణవ్ పాల్గొన్నారు. మే నెల 1నవ తేదీ నుంచి 4వ తేదీ వరకు ముంబైలో ఈ సదస్సు జరుగుతుందని తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన నూతన తరం సృజనకారులకు వేవ్స్ అద్భుతమైన వేదికగా నిలుస్తోందని అన్నారు.

**----------- బైట్ - అశ్విని వైష్ణవ్ ----------**

శరవేగంగా మారుతున్న ప్రపంచంలో భారత్ స్థానం ఎంతో విలక్షణమైందని అశ్వీని వైష్ణవ్ పేర్కొన్నారు. ముంబై గుర్గావ్ లోని ఫిల్మ్ సిటీ వద్ద మొట్టమొదటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

వేగంగా మారుతున్న మీడియా, ఐటీ, వినోద రంగాల్లో వివిధ చర్చలకు సహకారానికి సృజనాత్మకతను పెంపొందించడంలో వేవ్స్ కీలక పాత్ర పోషిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. కథలను చెప్పడంలో భారతీయులు సంప్రదాయాన్ని అత్యాధునిక సాంకేతికతతో మేళవించి స్టోరి టెల్లింగ్ ప్రక్రియలో దూసుకు వెళుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సదస్సు దేశంలోని మీడియా రంగ నేతలు, భాగస్వాములను ఒక వేదికపైకి తీసుకురావడంతో పాటు ఆవిష్కర్తలకు వివిధ అవకాశాలను అందిస్తుందని జైశంకర్ పేర్కొన్నారు.

**------------ బైట్ – జైశంకర్ ------------**

**NSD**

---------------------------

**MAURITIUS FM - PM MODI**

రానున్న రోజుల్లో ప్రపంచంలోనే భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని మారిషస్ ఆర్థిక మంత్రి

ధనంజయ్ రామ్ ఫుల్ ప్రశంసించారు. మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న సంవత్సరాలలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని రామ్ ఫుల్ అన్నారు. భారతదేశానికి మారిషస్ తో ఉన్న సత్సంబంధాలకు తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు.

**NSD**

---------------------------

**REV. TN- RUPEE SYMBOL ISSUE**

తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ఆర్థిక సర్వే బుక్ లెట్ లో సహజమైన రూపాయి చిహ్నాన్ని మార్చి తమిళ భాషలో రూ. అర్థం వచ్చే అక్షరాన్ని చేర్చడాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా విమర్శించారు. తమ సొంత ఎమ్మెల్యే కుమారుడు రూపొందించిన రూపాయి చిహ్నం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని దానిని ఇప్పుడు డీఎంకే ప్రభుత్వం అగౌర పరిచిందని మంత్రి ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ చిహ్నాన్ని ఆమోదించారని ఆ సమయంలో డీఎంకే కూడా భాగస్వామ్య పక్షంగా ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో డీఎంకే ప్రభుత్వం విరుద్ధమైన నిర్ణయం తీసుకుంటుందని ఆమె ఆరోపించారు.

**NSD**

---------------------------

**MORN. UP SOLAR CITIES**

స్వచ్ఛ ఇంధనం, సుస్థిర పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉత్తరప్రదేశ్ లోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్స్ ను సౌర నగరాలుగా మార్చనున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రకటించారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ అన్న అంశంపై గోరక్ పూర్ లో నిన్న జరిగిన మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్ 22 వేల మెగా వాట్ల స్వచ్ఛ ఇంధన ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుందని ఆధిత్యనాథ్ తెలిపారు. అయోధ్య ఇప్పటికే 6 వేల మెగా వాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసి రాష్ట్రంలో మొట్టమొదటి సౌర పట్టణంగా మారిందని అన్నారు. ఇదే విధంగా బుంధేల్ ఖండ్ కూడా 5 వేల మెగా వాట్ల హరిత ఇంధన కారిడార్ గా అబివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

**-----------బైట్ – యోగి ఆదిత్య నాథ్ ----------**

**NSD**

---------------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని తాజావార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్ ను సబ్స్క్రైబ్ చేయండి.

--------------------

**Holi**

రంగుల పండుగ హోళిని ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. పండుగ అందరిలో ఉత్సాహాన్ని, సంతోషాన్ని నింపాలని సామాజిక మాధ్యమ పోస్ట్ ద్వారా తెలియజేశారు. హోళి పండుగ చెడుపై మంచి గెలుపుకు, వసంత రుతువు ఆగమనానికి సూచన అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు ధన్కడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రజలకు హోళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపాలని ఐక్యత భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

**NSD**

---------------------------

**CBSE**

హోలీ పండుగ వేడుకలు రేపు కూడా కొనసాగుతున్నప్పటికీ, రేపు జరగవలసిన పన్నెండో తరగతి హిందీ పరీక్షలు యధావిధిగా జరుగుతాయని సీబీఎస్సీ స్పష్టం చేసింది. అయితే రేపు పరీక్షకు హాజరు కాలేని వారు, మార్చి 15న క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించే ప్పరీక్షకు హాజరు కావచ్చని సీబీఎస్సీ ప్రకటనలో తెలియజేసింది.

**NSD**

---------------------------

**ANNAMALAI STALIN**

ఇటీవల ఈడీ తమిళనాడు మార్కెటింగ్ సంస్థ టాస్మాక్ పై జరిపిన దాడుల నుంచి దృష్టిని మళ్లించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఏం.కే స్టాలిన్ ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై ఆరోపించారు. టాస్మాక్ లో వెయ్యి కోట్ల రూపాయల మేర అక్రమ సొమ్ము లభించినట్లు ఆధారాలు కనిపిస్తున్న నేపథ్యంలో స్టాలిన్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే నైతిక బలాన్ని కోల్పోయారని, ఈ విషయంలో ఆయన తమిళనాడు ప్రజలకు తప్పక జవాబు చెప్పాలని అన్నామలై వ్యాఖ్యానించారు.

**NSD**

---------------------------

**CRICKET-WPL**

మహిళల ప్రీమియర్ లీగ్ లో భాగంగా రేపు జరిగే ఫైనల్ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి. కాగా ముంబై బ్రాబోర్న్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు 47 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్ పై విజయం సాధించింది.

**NSD**

---------------------------

**WORLD PARA ATHLETICS**

ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ పోటీల్లో మన దేశం 134 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ట్రాక్ ఎండ్ ఫీల్డ్ సహా అన్ని విభాగాల్లో మన క్రీడాకారులు సత్తా చాటడంతో భారత్ 45 స్వర్ణ, 40 రజత, 49 కాంస్య పతకాలను

సాధించింది. ఆఖరి రోజైన నిన్న జరిగిన షాట్ పుట్ విభాగంలో సాగర్ బంగారు పతకాన్ని, జంకా సింగ్ రజత పతకాన్ని, బాలాజీ రాజేంద్రన్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. 200 మీటర్ల టీ35 విభాగంలో డిమిత్రి సఫ్రనో 24.20 సెకన్ల ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో మన దేశానికి చెందిన వినయ్ రజతం, అభిషేక్ బాబా సాహేబ్ జాదవ్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. మహిళల 200 మీటర్ల టీ35-టీ38 పోటీలో ఆస్ట్రేలియా క్రీడాకారిణి రియానన్ క్లార్క్ బంగారు పతకాన్ని గెలుచుకోగా, మన దేశ క్రీడాకారిణి ప్రీతిపాల్ రజతాన్ని కైవసం చేసుకున్నారు. అంతకుముందు జరిగిన 100 మీటర్ల పందెంలో కూడా ప్రీతి రజత పతకాన్ని గెలుచుకున్నారు.

**NSD**

---------------------------

**RANYA RAO ED**

కన్నడ నటి, కర్నాటక మాజీ డీజీపీ మనవరాలు రన్యా రావు ప్రమేయం కలిగిన సంచలన బంగారం అక్రమ రవాణా కేసు విచారణలో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరెట్ నిన్న బెంగళూర్ సహా పలు చోట్ల సోదాలు నిర్వహించింది. రన్య సన్నిహిత మిత్రుడు తరుణ్ రాజు నివాసంలో కూడా ఈడీ సోదాలు జరిపింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తోంది. కాగా రన్యా భర్త జతిన్ ప్రమేయాన్ని కూడా విచారణ సంస్థలు పరిశోధిస్తున్నాయి.

**NSD**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు  వింటారు.

----------------------------

**VISHNU::DIVYA DP-I 14.03.2025**
**REV. TN- RUPEE SYMBOL ISSUE**

**Union Finance Minister Nirmala Sitharaman has criticised the Dravida Munnetra Kazhagam (DMK)Government in Tamilnadu for replacing the original rupees symbol with a Tamil Ru in a post in the twitter by the Tamilnadu Chief Minister M. K. Stalin.**

The finance minister accused the DMK Government for disrespecting the rupees symbol which was designed by a person who was their own MLA's son. She stated that this design was accepted during the UPA period in which they were a part. She accused the DMK Government for taking contradictory stand on the issue. Former Chief Minister and opposition leader E. Palanisamy also accused the DMK Government for evading main issues and adopting silly political games. State BJP Chief K. Annamalai also accused the Government for diverting people's attention and maintaining double standards.

**<><><> Joy /Chennai /Mail/0852 HRS**

**WAVES**

Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw has announced a 1 billion-dollar fund for the creator's economy as part of the World Audio-Visual and Entertainment Summit (WAVES) 2025. He said, the event to be held in Mumbai from May 1st to 4th, will give creators community a platform to create high value content. Mr Vaishnaw was speaking at a high-level session on WAVES 2025 organised in New Delhi yesterday. The session, organised by the Ministry of Information and Broadcasting, sought to engage the international community ahead of the WAVES 2025. Mr. Vaishnaw informed that the first Indian Institute of

Creative Technology (IICT) will be established near Film City in Goregaon, Mumbai.

Speaking on the occasion, External Affairs Minister S Jaishankar said, WAVES will serve as a pivotal platform for fostering discussions, collaboration, and innovation for the Media and Entertainment industry. He noted that the event will unite industry leaders, stakeholders, and innovators to explore opportunities, address challenges, and shape the future of the sector.

**VISHNU:: DIVYA MP-I I**
**14.03.2025**
**MAURITIUS FM - PM MODI**

Mauritius Foreign Minister Dhananjay Ramful has lauded Prime Minister Narendra Modi, crediting him for India's rapid rise enroute to becoming the world's third-largest economy in the near future. He said that India is on track to become the third-largest global economy and this is largely thanks to Prime Minister Modi's leadership. Mr. Ramful emphasised that India is not only emerging as an economic powerhouse but also as a superpower. Ramful added that in the coming years, all eyes will be on India, and Mauritius is deeply honoured to have such a privileged relationship with the country.

Prime Minister Modi returned to New Delhi early yesterday after concluding a landmark State Visit to Mauritius during which he attended the National Day celebrations of the Indian Ocean nation as the Chief Guest for the second time, an honour he first received in 2015.

**<><><> IANS/0809 HRS**

**VISHNU MP-I**
**14.03.2025**
**MORN. UP SOLAR CITIES**

Uttar Pradesh Chief Minister Yogi Adityanath has announced that all municipal corporations in the state will be transformed into solar cities as part of the state's commitment to clean energy and sustainable urban growth. The announcement came during the concluding session of a three-day workshop and national conference on the National Clean Air Programme (NCAP) held in Gorakhpur yesterday. Chief Minister Adityanath outlined that Uttar Pradesh is targeting the generation of 22 thousand

Mega Watt of clean energy. He further said that Ayodhya has already become the state’s first solar city, with the generation of 6,000 Mega Watt of renewable energy. Similarly, Bundelkhand is also developing a green energy corridor with a capacity of 5,000 Mega Watt, he added.

The Chief Minister further said that achieving India’s net-zero emissions target by 2070 will require collective efforts from all levels, from national to local. He emphasised that public involvement in environmental conservation is a must. He said, no movement can succeed without public involvement.

**<><><> CB/IANS/0629 HRS**

**VISHNU MP-II 14.03.2025**

**WORLD PARA ATHLETICS**

India wrapped up a remarkable campaign at the World Para Athletics Grand Prix 2025 in Delhi, finishing atop the medals table with an impressive total of 134 medals, including 45 gold, 40 silver, and 49 bronze. With outstanding performances across track and field events, the host nation showcased its growing strength, depth, and determination in para-athletics on the global stage. The final day of the Grand Prix featured several thrilling moments, adding to India's dominant run in the competition.

In the men's shot put F11-F20 category, India swept all the medals, as Sagar clinched gold with a throw of 11.47 metre, followed by Janka Singh with silver with 9.91 metre and Balaji Rajendran with bronze with 9.89 metre.

The men's 200 metre T35 event saw Dmitrii Safronov, a Neutral Paralympic Athlete, taking gold with a time of 24.20 seconds. India's Vinay claimed silver while compatriot Abhishek Babasaheb Jadhav bagged the bronze.

In the Women's 200m T35-T38 event, Australia's Rhiannon Clarke won the gold medal, while Margarita Goncharova, representing the Neutral Para Athletes contingent, claimed silver. India's Preeti Pal secured the bronze with a time of 31.50 seconds. Earlier, Preeti had also won a silver medal in the 100m race.

**<><><> REETU/PTI/0529 HRS**

**SKS NP-I 13-03-2025**

**RANYA RAO ED**

The Enforcement Directorate (ED) today launched an investigation into the sensational gold smuggling case involving Kannada actress Ranya Rao, the stepdaughter of Karnataka DGP K. Ramachandra Rao. ED has conducted searches and raids at eight locations in Bengaluru and other places. The sleuths have conducted raids till late in the evening at the residence of Ranya Rao on the upscale Lavelle Road in Bengaluru. Simultaneous raids were also conducted on the residence of Tarun Raju, a close friend of Ranya Rao and grandson of a star hotel owner on the Kumara Park East Road in Bengaluru. Tarun has been arrested and grilled by the Directorate of Revenue Intelligence (DRI) currently. The raids were also conducted on the owner of a gold mortgage and loan company in Koramangala locality of Bengaluru.

Meanwhile, the Directorate of Revenue Intelligence (DRI) was also conducting raids at nine locations across Bengaluru, targeting the flats and properties of Ranya Rao's husband, Jatin Vijaykumar Hukkeri. On Tuesday, Jatin obtained an interim order from the High Court restraining the DRI from arresting him. Sources revealed that investigations have found that Ranya Rao had booked round-trip tickets from Bengaluru to Dubai using Jatin Hukkeri's credit card, raising suspicions about his involvement in the gold smuggling case.<>

**IANS/0017 HRS**

**SKS NP-II 13.03.2025**

**CRICKET-WPL**

In the Women's Premier League Cricket, Mumbai Indians stormed into the final after a dominant 47-run victory over Gujarat Giants in the Eliminator at Brabourne Stadium, tonight. With this win, Mumbai Indians set up a thrilling title clash against Delhi Capitals on Saturday.

Batting first on a fresh pitch, Mumbai posted a massive 213 for 4, with the help of brilliant knocks from Hayley Matthews 77 runs, Nat Sciver-Brunt 77 runs and a quickfire 36 runs by captain Harmanpreet Kaur.

In the chase, Gujarat Giants faltered despite some resistance from Danielle Gibson and Phoebe Litchfield. Hayley shone with the ball too, taking 3 wickets, while Amelia Kerr, Nat Sciver-Brunt, and Shabnim Ismail also contributed with wickets. Gujarat Giants were bowled out for 166 runs in 19.2 overs.

Mumbai Indians's victory sets up a rematch of the 2023 WPL final against Delhi Capitals, as they look to claim another title at home on Saturday.<>

**MAYUR/NET/0000 HRS**

**VISHNU** **DP-I**

**14-03-2025**

**PREZ-HOLI**

President Droupadi Murmu today greeted countrymen on the auspicious occasion of Holi, the festival of colors. In a social media post, the President said that the festival is a symbol of India's precious cultural heritage and gives the message of unity, love, and harmony. Ms. Murmu urged the citizens to come together and take a pledge to fill the lives of all the children of Mother India with the colors of continuous progress, prosperity, and happiness.

**<><><>PRIYA/0858 HRS**

**VISHNU** **DP-I**

**14-03-2025**

**VP-HOLI**

Vice President Jagdeep Dhankhar today greeted citizens on the auspicious occasion of Holi. In a social media post, Mr. Dhankhar said that Holi marks the triumph of good over evil and the arrival of spring, symbolizing new beginnings and fresh perspectives. He wished that this Holi serve as a reminder for every citizen to color the thoughts with compassion, actions with kindness, and vision with hope for a great nation.

**<><><>PRIYA/0938HRS**

**ANNAMALAI STALIN**

Tamil Nadu BJP President K. Annamalai today accused Chief Minister M.K. Stalin of attempting to divert public attention from the recent

Enforcement Directorate (ED) raids on Tamil Nadu State Marketing Corporation (TASMAC), the state's Excise Minister V. Senthil Balaji, and liquor-supplying companies. In a social media post, Annamalai said, the ED has uncovered documents from distilleries linked to the generation of unaccounted cash amounting to Rs 1,000 crore, which was paid as kickbacks. The DMK has been exploiting common man to fill its party coffers by manipulating the system, and Chief Minister M.K. Stalin is duty-bound to answer who received these kickbacks. With the ED alleging financial irregularities of Rs 1,000 crore in the state-run TASMAC, the State BJP President questioned CM Stalin's moral right to continue in office. He insisted that the Chief Minister must respond to the allegations and take responsibility for the corruption within TASMAC. Annamalai, a former IPS officer-turned-politician, urged the people of Tamil Nadu to join the BJP's movement against what he described as the corrupt DMK government. The Tamil Nadu BJP has also announced a protest outside the TASMAC headquarters in Chennai on March 17.<>

**IANS/2316 HRS**

**CBSE**

The Central Board of Secondary Education (CBSE) has said that the Class 12 examinations scheduled to be held on Saturday, will be conducted as planned despite extended Holi celebrations across various parts of the country. The board, in a statement, said that the Class 12 examination for Hindi Core and Hindi Elective subjects will be held on the scheduled date. It added that students who are unable to attend the examination on 15th March will be given an opportunity to appear in the special examination conducted for students participating in national or international-level sports events.